★ వాస్తవం ★

— సొదుం రామమోహన్

చేయాలని ఎంత ఇష్టమున్నా, కొన్ని పనులు మనం సకాలంలో చేయలేక పోతూంటాం. హైదరాబాద్ వచ్చి నెలయింది. వచ్చినప్పటినుండీ లలిత పాపం రోజూ నాకు వల్లిక్ గార్డెన్స్ చూపిందరూ అని దీనంగా అడుగుతూనే వుంది. ఇద్దరం కలిసి గార్డెన్స్‌లో హాయిగా తిరగాలనే ఇష్టం నాకూ లేక పోలేదు. అయినా అవిడకు వల్లిక్ గార్డెన్స్ ఈరోజుకీ చూపించలేక పోయాను. విశాఖకి నేనీపనిచేయకపోవడానికి అట్టే బలవత్తరమైన కారణమేమీలేదు. ఆఫీసువదిలేసరికి అయిదుకావటం, అయిదు కొచ్చి ఇంత కాఫీ తీసుకుని. చెమట తుడుచు కుంటూ ఇంటికెళ్ళేసరికి అవుతుకావటం. ఇంట్లో ఈజీఛైర్‌లో కూలబడేసరికి అంపట రావటం.ఏరోజుకారోజు 'వల్లిక్ గార్డెన్స్' వని బాయిదా వేయడం అడుగుతూనేవుంది, పాపం ఇవ్వాళ ఆదివారం ఇవ్వాళైనా ఆవిడని తీసుకరావల్సింది గార్డెన్స్ కి - కాఫీ ఇవ్వాళ్టికి మాత్రం లలిత నన్ను క్షమిస్తుంది. ఎందుకంటే నింట దగ్గర అయిదుదేరింది గార్డెన్స్‌కని కాదు. పది రూపాయల అప్పు కోసం; ఆతిరునిట్ట మిత్రుడు అప్పిచ్చాడు. మనసుకు కాస్త హాయి అనిపించింది. ఇలా వచ్చాను గార్డెన్స్‌కి.

గార్డెన్స్‌లో తండ్రాన్ని చూసి షాక్ తిన్నాను. తండ్రం నాకు కాలేజీ మేట్. కాలేజి వదలి ఆరేళ్ళయింది. అరేళ్ళుగా తండ్రాన్ని గూర్చి వినడం కాని, వాణ్ణి చూడటం గాని జరగలేదు, నా కాళ్ళర్యమేసింది వాణ్ని చాలాకాలానికి చూసినందుకు కాదు; వాణ్ని ఆ స్థితిలో చూసినందుకు. నన్ను చూస్తూనేవాడు చాలా వుత్సాహంగా మాట్లాడాడు!

"ఏంరా కులాసా? ఎక్కడ వుద్యోగం? ఎంతిస్తారు? విడ్డలెంతమంది? మొత్తానికి చాలా చిక్కి పోయావురా?"

కాసేపు సిద్ధాపాటి మాట్లాడుకున్నక, వాడు నన్ను వాళ్ళింటికి రమ్మని బలవంతం చేశాడు. ఇల్లుకూడా గార్డెన్స్‌కిదగ్గరే. పోక తప్పిందుకాదు. ఇద్దరం నడచే వెళ్లుతున్నాం. ఇద్దరిమధ్య మౌనం అవహించింది. తండ్రం గతం కాలూకు విషయాలు ఒక్కటొరి నాకు విజ్ఞప్తి కొచ్చాయి.

బి. ఏ. అయిపోతూనే నేనులలితను పెళ్ళి చేసుకున్నాను. మా పెళ్ళి మా ఇంట్లో ఎవరికీ ఇష్టంలేదు. కట్నంలేని పెళ్ళిఅంటే నీవాళ్ళకి చాలామంది తల్లిదండ్రులకి ఇష్టముండదు. లలిత అప్పుడు చాలా అందంగా వుండేది. అందానికితోడు ఎప్పుడూ వుల్లాసంగా హాయిగా, నవ్వుముఖంతో కళకళ లాడుతుండేది. అవిడ, నా పెళ్ళిఅయిన నరిగ్గా అడుసెల్లకు తండ్రం పెళ్ళి పత్రిక [illegible]కు, వీలైక పెళ్ళికి వెళ్ళలేక పెళ్ళికిపోయిన కొందరి మిత్రుల ద్వారా తండ్రం పెళ్ళి విషయాలు విన్నాను. తండ్రం భార్య చాలా అనాకారట, ఎంత అనాకారిఅంటే, ఆ అమ్మాయిని నా పెళ్ళామని వలుగురిలో తిరగమని నాకు లక్ష రూపాయ లిచ్చినా - వేనానని చేయలేను. భాబూ అన్నాడో అనినాహిత మిత్రుడు మరెందుకు తండ్రంఆమెని చేసుకొన్నాడంటే డబ్బుకోసం! కేవలం డబ్బుకోసం!! తండ్రానికి మామగారు యాభైవేల రూపాయలు కట్నం కుదిచిందారు, పైగా ఏదో వ్యాపారం చేయిస్తాడని హామీకూడా యిచ్చారట. తండ్రం క్షావకం వచ్చినప్పుడల్లా వాడి కోసం నేను తెగ ఖాలిపడి పోయేవాణ్ని పూర్ఫెలో అని మనసులోనే సానుభూతి చూపేవాణ్ని. పాపం ఆ అనాకారి భార్యను కట్టుకుని ఎంత కుమిలిపోతున్నాడో కదా అని బాధపడేవాణ్ని డబ్బుకేముందిరా అనేవాణ్ని. ఇవ్వాళ వుంటుంది, రేపు పూడుతుంది. పైగా కురూపి అయితే జన్మాంతం కుళ్ళి చావవలసింది - ఇంటా - బయటా. ఇంట్లో అయితే ఎలాగోలా సర్దుకోవచ్చు. బయటవాళ్ళతో మరీ కష్టం. పెద్ద మనుషులు యెప్పుడూ ఇతరుల మనసుకు తొడపాశం పెడదామనే కాస్త్రయత పడుతుంటారు.

తండ్రం నన్ను పార్కులో చూచినప్పుడు ముఖం తప్పిస్తాడనుకొన్నాను. వాడలా ఏం చేయలేదు. పైపెచ్చు చాలా వుత్సాహంగా మాట్లాడాడు. రేపు వస్తానన్నా యిప్పుడే యింటికి రమ్మని పట్టు పట్టి నన్ను పీల్చుకుపోతున్నాడు. వాడి దాంపత్యజీవితం వల్ల వాడికి అణుమాత్రం ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సు లేనట్లుంది. ఆ విషయమే నన్ను మొదట షాక్ తినిపించింది.

ఇంట్లో కూచున్న కాసేపటికి "గారదా! కాఫీ నట్రా రెండు" అని కేకేశాడు. గారద అయిదు నిముషాల్లోనే కాఫీ పట్టుకొచ్చింది. తండ్రం పరిచయం చేశాడు. ఆమెని చూచి వాడు డబ్బు కోసం ఆమెను చేసుకున్నాడన్న వార్తను కన్‌ఫర్మ్ చేసుకున్నాను. కానీ, మనిషిలో కాస్త సంస్కారమున్నట్టే తన దిపించింది. మొత్తానికి ఇద్దరూ చాలా అన్యోన్యంగా, హాయిగా. కాపురం చేస్తున్నట్టే పిలయ్యాను.

తర్వాత వాడు, వాని బిజినెస్ విషయం తెవ్వడం మొదలెట్టాడు.

దేనికో ఏజన్సీ తీసుకున్నాడట. కొంత శ్రమకోర్కూడిన పనేనట. కానీ ఏడాదికి ఓ పాతిక వేలకు తక్కువ వుండదట ఆదాయం. వ్యంత ఇల్లు-వంట మనిషి సర్వెంట్ మెయిడ్ హైదరాబాద్‌కు దూరంగా నాలుగెకరాల ద్రాక్షతోటకూడా వుందట.

చేని వచ్చేముందు వాన్ని ఒక ప్రశ్న వేశాను.

"ఓరే తండ్రం! ఇంతకూ అందం-ప్రేమ వీటిమీద నీకు నమ్మకముందా!" నే నాశించినట్లు, నా ప్రశ్న వాణ్ణేమీ కకిలుణ్ణి చేయలేదు. పైగా విర్లక్ష్యంగా చిన్న నవ్వు నవ్వాడు. నాకు ఏడిచి పెట్టబుద్ధి కాలేదు. చెప్పవేం?" అన్నాను.

"వాటిమీద నీకుందా అనమ్మకం?" తండ్రం ప్రశ్నకు వెంటనే అవునని సమాధానం ఇచ్చాను.

"మరి ఆ అందం - ప్రేమ నీకు సౌఖ్యాన్నిస్తున్నాయా?" అన్నాడు.

నేను కాసేపు తటపటాయించాను. నా అహం సహనాన్ని కోల్పోయింది. "సౌందర్యం. సత్యం - ప్రేమ లాంటివి నాకేకాదు. అవి దక్కిన వారందరూ సుఖపడిపోతారు."

వాడు నమ్మనన్నట్లు తలవూపాడు. తర్వాత కాసేపాగి అన్నాడు. "నీవెందుకు ఆ ప్రశ్న వేశానో నీకు తెలుసు. నేను నిజం చెబుతున్నానుగా. ఇప్పటి వరకూ అనంతృప్తీ - కష్టం - అసౌఖ్యంలాంటివి నేనెరగనే ఎరగను. ఆశ్చర్యమేమంటే, నీలాంటోళ్ళు - సౌందర్యం - ప్రేమల్ని గూర్చి ఆలోచిస్తారే తప్ప - డబ్బునుగూర్చి బొత్తిగా ఆలోచించరు. డబ్బు మీ దృష్టిలో అతిసీనం. అవునా? అక్కడే మీరు పొరబడుతున్నారు. సౌందర్యం - ప్రేమలాటివి లభ్యంకాకపోవన్నా డబ్బే ప్రధానమన్న విషయం నీలాంటోళ్ళకు ఎందుకు తెలీదో నాకు అర్థంకావడంలేదు. డబ్బు సమస్యాన్నీ యిస్తుందనే భ్రమ నాకులేదు. కానీ అది చాలా నాటిని అందిస్తుంది. సౌఖ్యం - సౌకర్యం - సంతృప్తీ - ఆనందం లాటివి డబ్బుపల్లే దొరుకుతాయని మరచిపోకు."

వాడి లెక్చర్‌విని నాకు చిర్రెత్తుకొచ్చింది.

"అయితే వేదవాళ్లు సుఖపడ్డం లేదంటావా?" అన్నాను.

"ఓ మాటాగా" వాడు నవ్వుతూ ఎగతాళిగా మాట్లాడాడు. "ఎందుకు సుఖపడ్డంలేదూ? మాటవరసకు నువ్వే వున్నావు. నువ్వు యీ అయిదారేళ్ళగా సుఖపడేకదా అంత చిక్కిపోయావు. మోహం చూడు ఎలా కళకళలాడుతున్నదో! సుఖపడుతున్నావట!!

నేను చివాల్న లేచి బయటకు వచ్చాను. వెనక్కు కూడా చూడకుండా రోడ్డెక్కాను, ఎంత తుడుచుకున్నా చెమట ఏకధారగా ప్రవహిస్తోంది. తబ్బుకొన్న కొద్దీ వాడి మాటలు ఈపెల్లా గుచ్చుకుంటున్నాయి.

సోవియట్ వ్యంగ్యం

— మాన్యుయల్ సెమ్యూనోవ్

("కాకిడైల్" ప్రధాన సంపాదకుడు)

సార్టికోవ్ - స్చెడ్రిన్, గోగోల్, గ్రిబోయెదోవ్, చెకోవ్‌ల రచనలు చదివిన వారికి రష్యన్ సాంప్రదాయిక సాహిత్యంలో వ్యంగ్యం గురించి బాగా తెలిసే వుంటుంది. వాటికితోడు మయకోవ్‌స్కీ, ఇల్ఫ్, పెట్రోవ్, కటయేవ్, విష్కోవ్, జోష్చెంకోల పేర్లు కూడా వినివుంటే సోవియట్‌లోని నూతన పరిస్థితులలో వ్యంగ్య సాహిత్య చరిత్రను విశేషం శ్రమలేకుండా అర్థం చేసుకోగలుగుతారు.

ఈ సాహిత్య భాగం ఇప్పుడు ఏ విధంగా వుంది?

నూతన ప్రచురణలను చదువుతున్న వారికి సోవియట్ సాహిత్యంలోనూ, కళలోనూ వ్యంగ్య సాహిత్యం ఎక్కువగా వున్నదంటే ఆశ్చర్యమే అనిపిస్తుంది.

నిర్దాక్షిణ్యంగా విమర్శించే ఈ సాహిత్యం అభివృద్ధి పొందేందుకు సోవియట్ జీవితంలో అనుకూల పరిస్థితులు వున్నాయా? సోవియట్ వ్యంగ్య సాహిత్యానికి భవిష్యదాశ వుందా?

వుందనిచెప్పడానికి ఏమాత్రం సందేహం అక్కర్లేదు.

సోవియట్ సాహిత్య చరిత్రలోని కొన్ని విషయాలు పరిశీలిద్దాం.

సాహిత్య పత్రిక "అక్టోబరు" సంపుటాలు పన్నెండు నా ముందు వున్నాయి. అక్కడొక్కటీ ఇక్కడొక్కటీగా తీసినవి కావు. వరస ఫైలులోవివి అన్నీ, పన్నెండు నెలలో ఇది వ్యంగ్యకథలు మూడు, రెండు కామెడీలుగా ప్రకటించింది.

ఈ 5 - 6 సంవత్సరాలలో వివిధ ప్రచురణ సంస్థలు ఒక ఏడాదిలో వ్యంగ్య నవలలూ, కథలూ ప్రకటించాయి. వాటిలో జి. బ్రోయెదోర్‌స్కీ వ్రాసిన "విజ్ఞాన శాస్త్రవిధి", "జిమ్మిదుబ్బులలో" అనే కథలు రెండు; ఎం. ఎదెల్ వ్రాసిన "అర్జంటు టెలిగ్రామ్", "నీకెందుకీ కోపం?" అనే రెండు నవలలు; 'నైలాన్‌కోటు', 'పెద్ద విజయం' అనే ఎస్. షత్రోవ్ కథలు రెండు; "సోమవారం మహా కష్టదినం" అంటూ నిశాన హాస్యజనకమైన ఎ. వాసిల్యేవ్ కథలు వున్నాయి. ఇవన్నీ ఎన్నోవేల ప్రతులు ముద్రింప బడ్డాయి. కొన్నిటిని సినిమాలు కూడా తీశారు.

వాటి కథా సంగ్రహాలు చెప్పడం నులభం కాదు. విజ్ఞానశాస్త్ర రంగంలో నీతి నియమాలులేని ఎదవీ వ్యామోహపుమల్ని జి. బ్రోయెదోర్‌స్కీ తన కథలో తూర్పారపట్టేశాడు. యువజనులలో అప్పుడప్పుడు ఏర్పడే అసహ్యకరసంబంధాలను ఎం. ఎదెల్ వెక్కిరించాడు. నమూనాన్నివందుకుతినమూనే రకాలను అపహాస్యం చేస్తూ ఎస్. షత్రోవ్, అర్క్. వాసిల్యేవ్‌లు వ్రాశారు. (ఈ మాదిరి మనుష్యులూ. పాత్రలూ నమూనావ్యతిరేకులుగా భావించండి వ్యంగ్య రచనలకు గురిఅవుతున్నారు.)

సోవియట్ వ్యంగ్యరచయితలూ. హాస్య రచయితలూ వ్రాస్తున్న పెద్దరచనల స్థితిఇది. చిన్నకథలు. కరపత్రాలు. వార్తాపాయిళ్ళు అంగల పేజీలన్నిటాఅవే. వాటినన్నింటినీ సేకరించి మాస్కోలో, లెనిన్‌గ్రాడ్‌లో, యూనియన్ రిపబ్లిక్ రాజధానులలో, ఇతరపెద్ద పట్టణాలలో సంవత్సరానికి ప్రచురిస్తున్నాడు. క్రాకడైల్ ఒక్కటే సంవత్సరంలో వివిధ రచయితల 38 రచనలు ప్రకటిస్తూంది. ఒక్కొక్కటి 225,000 నుంచి 2,50,000 ప్రతులవరకూ ముద్రిస్తూంది.

ఇక్కడొకటి చెప్పాలి. వ్యంగ్యానికి తెర మీదా, రంగంమీదా కూడ ప్రముఖ స్థానం సంపాదించింది కనీసం ఒక వ్యంగ్య నాటకమన్నా ఆడని థియేటరు సోవియట్‌లో కనబడదు. వ్యంగ్య నాటకాలు చూడ్డానికి జనం విరగబడిపోతారు. సోవియట్ స్టూడియోలు ప్రతి సంవత్సరం డజన్లకొద్దీ వ్యంగ్య సినిమాలు తీస్తున్నాయి. వానివలన బాగా డబ్బు వస్తూంది.

ఇదీ ఇక్కడి విశిష్టత.

ఎంతో అభివృద్ధిగా వృద్ధి పొందుతున్న సోవియట్ సమాజంలో వ్యంగ్య రచనలకి అంత విశేషాదరం ఎందుకుండాలి అడగవచ్చు. ఏమిటి దానికి మూల కారణాలు? సమకాలీన సోవియట్ వ్యంగ్య రచయితల అభివర్ణనలను రెచ్చగొట్టే అపహాస్య ధాటనలను సృష్టిస్తున్న సామాజిక మూలాలేమిటి? గోగోల్, సాల్తకోవ్ - స్చెడ్రిన్‌లు మహాద్వేషంతో తూర్పారబట్టిన కఠోర సామాజిక అన్యాయాలూ, నైతిక వైకల్యాలూ సాగిన కాలం గతించిపోలేదా? నారి ఆధునిక వారసుల్ని ఉత్తేజపరుస్తున్నదేమిటి?

ఇదొక చాల ముఖ్యమైన ప్రశ్న. సమాజంలో వ్యంగ్యపాత్రమనుగురించిన ప్రశ్నయిది.

వ్యంగ్యంలోనున్న అద్భుతమైన విజ్ఞాన బోధనాశక్తికోసే దానికున్న గొప్ప విలువను చూడాలి. తుట్ట తుదకు జాగుబోతుల సంఖ్య కొంత తగ్గిందా లేదా అనేది అంతముఖ్యం కాదు. వ్యంగ్యం ఉన్నత నైతిక ప్రమాణాలను, ఆశయాలను వికసింప జేయడానికి, లోపాలులేని ఉత్తమ పౌరులను తయారు చేయడానికి, మనిషిలోని చెడును నష్టం గానూ, వికారంగానూ, కళాత్మకంగానూ, మనస్సులో బాగా ముద్రితమయేటట్లు గాను బట్టబయలు చేయడంద్వారా సహాయపడవలసినదే ఎక్కువ ముఖ్యం. వారే చెప్పుకుంటున్నట్టు సోవియట్ వ్యంగ్య రచయితల ప్రధాన కర్తవ్యం అదే. అది ఒక విపరీతంగా తోచవచ్చు. కాని వ్యంగ్యం యొక్క విశిష్టమైన విలువ. వ్యాధిగ్రస్తుడైన తరువాత వారికి వికిత్స చేయడంలో కంటే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలోనే వుంది.

పైన పేర్కొన్న ఒక ముఖ్యమైన సమస్యను మరోసారి పరిశీలిద్దాం. అభివృద్ధిలో సోవియట్ వ్యంగ్యం ఇంకా అభివృద్ధి చెందుతుందా? వ్యంగ్య రచయిత పని చాలా కష్ట మనేది నిర్వివాదాంశం. అయినప్పటికీ అది మంచి పరిజ్ఞానానే సాధిస్తుంది. ఒక కేంబ్రిడ్జి రచయిత ఉపయోగించిన అలంకారం ప్రకారం చెప్పాలంటే, దేశంలో నున్న చిత్రాలన్నీ సరిగానేవుంటూ. రచయిత ఒక విమర్శనాత్మక దృక్పథంనుంచి వాటిని చూడనవసరం లేకుండావుండే సమయం వస్తుందా? సిద్ధాంతరీత్యా అది సాధ్యమే. అయితే అప్పుడు జరిగేదేమిటి? వ్యంగ్య రచయితలు వెంటనే తమ వృత్తులను మార్చుకుని, కావ్యరచనలకు పూనుకోడంగాని, విజ్ఞానశాస్త్ర కల్పనాసాహిత్య రచనలకు పూనుకోడంగాని చేయవలసి వస్తుందా?

అలాంటి సమయం ఎన్నటికీ రాదని నా దృఢ విశ్వాసం.

అయితే దానికి కారణం, కొంతమంది వాదించేటట్లు, మానవునిలో వుండే బలహీనతలూ, దుష్టగుణాలూ శాశ్వతం అని వాటిని నిర్మూలించలేము అనేదికాదు. సమాజం దాని పరిణామక్రమంలో ఎల్లప్పుడు కూడ నవ్య నూతనమైన, ఉన్నతమైన ఆశయాలకోసం అన్వేషిస్తూ వుండటమే అందుకు కారణం. ఈ ఆశయాం దృష్ట్యానూ, వాటి ప్రమాణాల దృష్ట్యానూ వ్యంగ్య రచయితలు పెద్దతోవలను ఎల్లప్పుడూ విమర్శిస్తూ వుంటారు.

మానవజాతి గతానికి పీడ్కోలు యిస్తూ సత్యుతుంది అన్నాడు మార్క్స్. ఆ నవ్వే అత్యంత సమర్థవంతమైన వ్యంగ్య ఆయుధం.

నవ్వు మంచి ఆరోగ్యానికి చిహ్నం అని అందరికీ తెలిసినదే. ఒక శిశువు నవ్వుతున్నాడంటే వాడు ఆరోగ్యవంతుడుగా వున్నాడన్న మాట. ఒకజాతి విషయం, ఒక దేశం విషయంకూడా అంతే.

మన దేశంలో ఆరోగ్యవంతులైన ఆశావాదులైన ప్రజలు వివసిస్తున్నారు. మేలైన మనోభావాన్ని సృష్టించడానికి నవ్వు ఒక సాధనం. ఒక చికిత్సగా నవ్వును ఎల్లప్పుడూ ఆహ్వానించాలి.

సోవియట్ సాహిత్యంలో ఒక ప్రమాణంగా వ్యంగ్యం ఎందుకు వర్ధిల్లుతోందని ఆశ్చర్య పడేవారికి అది ఒక సమగ్రమైన సమాధానం కావచ్చు.

(మా)నవపురాణం

— మత్తే సత్యనారాయణ

పుట్టిచెట్టు నీడ చలువ
మానవతకు లేదు విలువ
నాడు పురాణమ్ము వినవ?
నవ పురాణ విధము కనవ?
పేదవాని కోపమతని

పెదవికి చేటని చెప్పిరి
పెనము నుండి అతగాడిని
భీకరాగ్ని బడద్రోసిరి.
పేదవాని కోపంబది
పెదవికి చేటని చెప్పిరి
మేలు కోరినపై యకని
మెడను కత్తి తేర చేసిరి!

ధన మూలం విదమ్ జగతి
యని వచించి వంచించిరి
విస్వార్థుల నిష్కపటుల
నిర్మోహుల నిర్దోషుల
నిర్భాగ్యుల నిరుపేదల
ధనార్జనకు వణమ్ముగా
ధనాఢ్యుల సుఖమ్మున కిం
ధనముగ జేసిరి బ్రతుకుల!

చరాచరం నిశ్చితమని
పురాకృతం సుకృతమని
పుట్టుకతో వర్ణమ్ముల
పుట్టించిరి వర్గమ్ముల
పుణ్య పాపముల నీతులు
పురాణాలు వినిపించిరి
కాల్తీకం కడుపుమంట
కాంమ్మది గడచిపోవ!

మేదోబల సంపన్నత
పేదను విరుపేద జేసె
కేదారము దున్నువాని
కేదారియు కానరాదు
పొదోవరి స్వర్గవాసి
దావలోవు వారణాసి
సాధారణ జీవరాసి
కేదో మరి యేకాదశి

చరిత్ర గతి తరచి చూడ
పరిణామపు టంచులరయ
ఆదిలోన నంద రొకటె
అంతమందు నంద రొకటే!
నడమంత్రపు సిరు లెందుకు
నంచి రమ్ము మున్ముందుకు
పుడమి చుట్టు తిరిగి చూడ
పూర్వాపర జాడలేదు!
పానుభూతి సౌమ్యగీత
సహోదరత సౌజన్యం
సమత మమత చచ్చెనేమి?
నాగరీక లోకపు మా
నవ మ స్తిష్కము మదింప
చెంరేగెను హలా హలము
కుల గోత్రము వర్ణ వ్యా
కుల సూత్రము జాతి మతా
కుల పాత్రము విద్వేషా
నలస్తోత్రము విలపుటెను!
కరుణా నిలయీచ, నమా
దరణాగత రోచి, అమృత
కలశా విర్భావ మెపుడో!
కలిశావ విమోచ నెపుడో!

గ్రంథ సమీక్ష

రాజమున్నారు 5 నాటికలు

110 పేజీలు; వెల: రు 2.50.
ఎం. శేషాచలం అండ్ కంపెనీ
ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్,
రాష్ట్రపతిరోడ్డు, సికిందరాబాద్

ఏమి మగవాళ్లు!, విమలం. విముక్తి. దెయ్యాల లంక. నాగుబాము అనే అయిదు నాటికలున్నాయి యీ సంపుటిలో. ఈ అయిదు నాటికలూ అయిదు రసగుళికలు, అయిదు కళాఖండాలూ అని చెప్పవచ్చు.

అయిదింటిలోనూ స్త్రీలే కథానాయికలు. స్త్రీలవల్లనే మొగ్గలు, స్త్రీలవల్లనే సానుభూతి.

అయిదింటిలోనూ విశిష్టమైన కథాకథనం అల్లిక జిగిబిగి, పాత్రచిత్రణ, పాత్రపోషణ, పాత్రోచిత సంభాషణాచాతురి, ఎడ నెడ హాస్యం, అనువర్తనాన్నసంపద, అద్భుతదయుకర కర భావాలు, దక్కని సందేశం కనిపిస్తాయి. పతితల మనస్సుల నాకట్టుకుంటాయి.

ఈ రాజమన్నారు ఏమి మగవాడబ్బా! స్త్రీలవల్ల మరీ యింత పక్షపాతమా అనిపించక మానదు.

'ఏమి మగవాళ్ళు' నాటికలో నాయిక కనకాంగి అందమైన వేశ్య. వేశ్యా జీవితాన్ని వదలి స్థిరమైన సంసార జీవితాన్ని కోరుకుని వేటుని పెళ్ళి చేసుకుంటుంది. సంప్రదాయాలను గూర్చి గొప్ప కబుర్లు చెబుతూ వేశ్యలను తూలనాడే పెద్ద మనుషులే ఆ వేశ్యపిల్లలో ఏకాంతంలో ఉండే అవకాశం దొరికేసరికి బ్రహ్మచైన బుట్టు రిమ్మతెగులు అన్నట్టు ప్రస్తుతిస్తారు. చివరకు కట్టుకున్న భర్త అకారణంగా తనను శంకించడగా కనకాంగి "ఛీ. ఏంమగవాళ్ళు!" అంటూ కాళి తెంపిపారేసి వెళ్ళిపోతుంది. తక్కువ పరిధిలోనే అయినా, కన్యాశుల్కం లోని మధురవాణిని గుర్తుకుతెస్తుంది యీ కనకాంగి పాత్ర.

"విమలం"లోనూ చిత్రరేఖ అనే వేశ్యయే కథానాయిక. తను నమ్ముకున్న జమీందారు రంగారావు కోసం తన సర్వస్వం ధారపోసి అతనిచే వరిత్యజింప బడుతుంది. ఆమె త్యాగం చివరకు విమలమవుతుంది. ఈ నాటిక మహాసా కథను గుర్తుకు తెస్తుంది.

'విముక్తి' నాటికలో రాధ అనే బాల వితంతువు కథానాయిక. సత్యం అనే యువకుడు తండ్రిమాటను కాదని, తండ్రి ఇంటి నుండి వెళ్ళిపోయి అమెను వివాహంచేసుకుంటాడు. ఆర్థిక ఇబ్బందులు పడుతూ సంసారం నెట్టుకొంటూ వస్తాడు. సత్యం తండ్రి వెంకటసుబ్బయ్య మేనకోడలు సుభద్ర కిరస్తానీ యువకుడితో లేచిపోయి, మతం పుచ్చుకుంటుంది. రాధతో వెంకటసుబ్బయ్య మనసుమారి, రాధను తన ఇంటికి రప్పించటానికి అంగీకరిస్తాడు. ఇంతలోగా రాధ దిగుడుబావిలోపడి ఆత్మహత్య చేసుకొంటుంది. అదీ విముక్తి!

నాటికలో రచయిత తిప్పిన యీ అనవసర మలుపు మూలంగా తాను ఆశించిన దానికి వ్యతిరేక ఫలితం లభించినట్లయిందేమోనని పాఠక మానదు. లేదిపోయిన సుభద్ర బాగానేవుంది. బాల వితంతువులు ఆశించే విముక్తి యిదేనా?

అయితే, బాల వితంతువుల పట్ల సానుభూతి కల్పించే మేరకు యీ నాటిక సఫలమైందని చెప్పవచ్చు.

'దెయ్యాల లంక' అనే నాటికలో సుందరి అనే బాల వితంతువుకు కూడ ఆత్మహత్యనే విముక్తిగా చూపాడు రచయిత. ఇందులో సుందరి ప్రేమించిన వలపతిరావు వివాహితుడు ఇద్దరూ ఒక విధంగా వివశులే. అయితే, దెయ్యాలలంకకన్న ఘోరంగావుంది. ప్రస్తుత సమాజం అన్న విషయాన్ని శ్రీ రాజమన్నార్ యీ నాటికలో బహుశక్తి వంతంగా ప్రతిపాదించాడు.

'నాగుబాము' అన్న నాటికలో రాజశుమారై జయశ్రీ నాగసుందరుడనే బొద్దశిల్పిని ప్రేమిస్తుంది. ఆశ్రమ దర్శం అయిరాగా, అతని ప్రాణ రక్షణార్థమై అతనికి చేతిపై పాము వేసిన కాటునుండి విషాన్ని పీల్చి, తన ప్రియుడిని రక్షించి తాను అశువులు బాస్తుంది జయశ్రీ.

రాజమన్నారు మొత్తం 20 నాటికలు వ్రాశారని ముందు మాటలో శ్రీ డి. రాలింగం వ్రాశారు. అవి కూడ గ్రంథస్థమయి రసజ్ఞుల కోసం ఎదురు చూద్దాం.

— నిడమర్తి ఉమారాజేశ్వరరావు

స్వీకారం

కళా కేళి

(ఆధునిక సాహిత్య మాసపత్రిక జనవరి - ఫిబ్రవరి 1969.)
ఎడిటర్: సోమసుందర్
గాంధీనగర్ - కాకినాడ-4
వెల: 60 పైసలు

* * *

"Thoughts of Progress Peacepul Coex his fance and IntellecI wa freedom bySoviet Phksicist A. D. Shakavov.
Price Rs. 50 Paise
New left forum
P. 29 Saheed Dinesh-Gupta Road, Calcutta-34.

* * *

Handlooms in Fourth Plan
by
S. SOMAPPA
President all India Handloom Fabrics making Co-operative Society Ltd., Bombay.
The Jupiter Press Private Ltd.
Madras—18.

* * *

గాంధీ శతకము

రచన
కూరెళ్ల రామనరసింగరావు
కృష్ణనగరము విశాఖపట్టణము
వెల రు 1.00

అన్న దమ్ములపోరు-తల్లికన్నీరు

పిట్టాపిట్టా కొట్టుకుచస్తే-పిల్లికి లాభమురా!
పిల్లీ పిల్లీ తగవులు కోతే-పెట్టి రొట్టె తినురా!
ఎప్పటివారము మనము సోదరా ఇప్పుడే కలిసామోయ్
చెప్పిన మాటలు వినకపోతివా ముప్పుతప్పదోయీ

ఆంధ్ర తెలంగాణాలను భేదము లౌరా మర్యాదా?
ఆంధ్రుల వైభవము అంత దీనితో అగ్గిపాలుకాదా

తెలుంగులంటే మీరు మేమురా తెలుగుతల్లి కనెరా
త్రిలింగదేశమే తెలంగానరా తెలివి తెచ్చుకోరా
మూడువేల వత్సరముల సంగతి నేడు తలచుకొనరా!
కూడదు భేదము ఐకమత్యమే కోరి పెంపుగనరా

— రేజేటి సీతారామస్వామి

గ్రంథ సమీక్ష

దగాపడ్డ తమ్ముళ్ళు

(స్త్రీ పాత్ర లేని హాస్య నాటిక)
రచన: కె. ఎస్. కె. వెంకటేశ్వర్లు,
బి. ఎస్. సి., ఎల్. ఎల్. బి.
ప్రచురణ: సీత శంకర్ వల్లి కేవన్స్,
సీతారామ విలాస్-71, మునిసిపల్ కాలనీ,
మలక్‌పేట, హైదరాబాద్-36

అణుయుగంలో అవిద్దలు కన్నవారి అగచాట్లు కాత్రయం తెలిపే తక్కని నాటిక. గోముఖం వ్యాఘ్రేశ్వరరావు ఓ కేటు. అందరినీ ముంచి వబ్బం గడుపుకుంటున్నాడు.

చలపతిరావుయింట్లో అద్దెకుంటూ, ఈశ్వర్ అయ్యర్ కాఫీహోటల్లో తినుగుయివ్వకుండా తింటూ, చిల్లర చిన్నయ్యశెట్టి దగ్గర చేతిఖర్చులకు చిల్లర తీసుకొంటూ కాలం గడుపుతున్నాడు.

ముగ్గురూ ఒకేసారి మెరుపు దాడి చేశారు వ్యాత్రంమీద.

జిత్తులమారి వ్యాఘ్రం ఓ యెత్తువేసింది. ఏమంటే పైముగ్గురికీ పెండ్లికుదిర్చిన అడపిల్లలున్నారు. ఇంతే యిట్టే చేసుకొంటాం నన్నాడు. ఒకరి సంగతి మరొకరికి తెలియకుండా. (పైగా బ్రహ్మదారిగా వుంటానుగాని కట్నం పుచ్చుకోను అన్నాడనుకోండి.)

తీరా త్రిమూర్తులు పెండ్లి విశ్వయానికి వచ్చేటప్పుడు వ్యాఘ్రం అడవుల్లోనికి పారిపోయింది.

అసలుకు తేలిందేమంటే యీ వ్యాఘ్రేశ్వరరావుకు సంకేతం భాదికారిణి పుత్తలీదాయికి యిది వరకే పుత్రికట్టాడుట.

దాదిమాటకథ అడ్డం తిరిగలేదూ?

— సారథి

యోగి వేమన

(6 వ పేజీ తరువాయి)

చూపటం దావుంది. కథా నాయకుడుగా దర్శకుడిగా శ్రీ వి. సత్యనారాయణ రాజు గావించిన కృషి ఈ చిత్రనిలో అడుగుగునా కన్పిస్తుంది. వేమనగా ఆయన చాలా గొప్పగా జీవించారని చెప్పక తప్పదు.

25 పద్యాలు, 4 పాటలు, ఒకదండకంలో సహా 4 దృశ్యాలు 16దాకా పాత్రలు. గల ఈ నాటకాన్ని ప్రదర్శించడం అంత సులభమైన విషయం కాదు.

నాటకం ఎంత గొప్పగా ఉన్నా వేమన అవరూప శక్తులు ప్రదర్శించటం వంటి కల్పనలు లేకుండా ఉంటే బాగుండేదేమో, చివరలో మరీ పొడుగైందేమో అన్న అభిప్రాయం కూడా కల్గించింది. ఆ దోషాలకు బహుశా సినిమాల ప్రభావం కారణంకావచ్చు.

ఏదేమైనా ఈ నాటకాన్ని అందించిన భారతీ సాహిత్య మండలివారు ఎంతైనా అభినందనీయులు.

ఈ నాటకంలో కొండవీటి ప్రతువుగా శ్రీ కొమరవోలు హనుమంతరావు. విలాసయ్యగా శ్రీ పి. వి. ఎస్. నారాయణ, అభిరామడిగా శ్రీ జి. సాంబయ్య, మదాలసగా కుమారి ఎస్. సుశీల, బతాంబగా శ్రీమతి బాలకోటేశ్వరి, ఇతర పాత్రలలో శ్రీయుతులు ఎస్. మరియన్‌బాబు, పిళ్ళా నారాయణరాజు, పోతిన సింహాచలం, జి. కామేశ్వరరావు, యు. రాజేంద్రప్రసాద్, టి. వి. రాఘవులు, తమ అవధులమేరకు చక్కగా పాత్రలను పోషించారు.

శ్రీ జి. రత్నారావు సంగీత సారథ్యాన శ్రీ వి. ఎస్. నారాయణమూర్తి పాడినవేమన పద్యాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉండి నాటకానికే జీవం పోశాయి. కుమారి చంద్రకాంత పాటలు, పద్యాలు, సుశీల నృత్యం నాటకానికి శోభ కూర్చాయి. శ్రీయుతులు నక్కా అప్పారావు ఆహార్యం, పి వి. ఆనంద్ నృత్యదర్శకత్వం, రాజా ప్రదర్శ్ రంగ ప్రదీపనం గావించారు.

— మల్లిక్

వేలము ప్రకటన

పోలవరం గ్రామ పంచాయితీకి చెందిన (1) బారవు మార్కెట్టు, (2) రోజువారి మార్కెట్టు, (3) లారీ స్టాండు, (4) కార్టు స్టాండులలో 1969-70 వ సంవత్సరమునకు రుసుములు వసూలు చేసుకునే హక్కును ది 24-2-1969 వ తేదీ సోమవారం సాయంత్రం 2 గంటలకు పంచాయితీ కార్యనిర్వహణాధికారి వారిచేగాని, వారి అనుమతిపొందిన మరియొకరిచేగాని పంచాయితీ ఆఫీసునందు బహిరంగముగా వే